## SSC PUBLIC EXAMINATIONS 2024-25

### గణిత శాస్త్రము (SCERT Modal paper I)

### ( తెలుగు మీడియం )

**సమయం : 3 గం. 15 నిమిషాలు** **గరిష్ట మార్కులు: 100**

**సూచనలు :**

1. మూడు గంటల 15 నిమిషాల సమయంలో 15 నిమిషాలు ప్రశ్నా పత్రం చదువుకోవడానికి కేటాయించడమైనది.
2. అన్ని సమాధానములు ఆన్సర్ బుక్ లెట్లో రాయవలెను.
3. ఈ ప్రశ్న పత్రము నాలుగు విభాగాలు కలిగి ఉండి 33 ప్రశ్నలు ఉంటాయి.
4. విభాగం IV నందు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.
5. సమాధానములు అర్ధమయ్యేటట్లు రాయవలెను.

## విభాగము -I 12 x 1 = 12 M

గమనిక : **i)** ఒక పదం లేక వాక్యంలో అన్ని ప్రశ్నలకు సమాధానములు ఇవ్వండి

**ii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

BALABHADRA SURESH

1. **6,20 ల క. సా. గు కనుగొనుము.**

సాధన : $6 = 2^1 \times 3^1$

$20 = 2 \times 2 \times 5 = 2^2 \times 5^1$.

$(6, 20)$ ల క.సా.గు $= 2^2 \times 3^1 \times 5^1 = 60$

| | |
|---|---|
| 2 | 6 |
| 3 | 3 |
| | 1 |

| | |
|---|---|
| 2 | 20 |
| 2 | 10 |
| 5 | 5 |
| | 1 |

2. **ప్రకటన : $x^3 - 2x^2 - 7x + 12$ అనునది ఒక ఘన బహుపది.**

**కారణం : బహుపది యొక్క పరిమాణం 3**

**(A)** ప్రకటన మరియు కారణము రెండూ సరియైనవి, కారణము ప్రకటనను అనుసరిస్తుంది.

**(B)** ప్రకటన మరియు కారణము రెండూ సరియైనవి, కానీ కారణము ప్రకటనను అనుసరించదు.

**(C)** ప్రకటన సరియైనది కాదు కానీ కారణం సరియైనది.

**(D)** ప్రకటన సరియైనది కానీ కారణము సరియైనది కాదు.

సాధన : A

3. **రెండు చలరాశులలో రేఖీయ సమీకరణం యొక్క రేఖాచిత్రము**

సాధన: ఒక సరళరేఖ.

4. **జతపరచుము**

(1) a, a+d........ అంకశ్రేఢి యొక్క n వ పదము [ ] (P) $\frac{n}{2}[2a + (n-1)d]$

(2) అంక శ్రేఢి లో n పదాల మొత్తం మొదటి పదం a చివరి పదం l ఇచ్చిన [ ] (Q) $a+(n-1)d$

(3) అంక శ్రేఢి లో n పదాల మొత్తం [ ] (R) $\frac{n}{2}(a + l)$

(A) 1 →P,2 →Q,3 →R
(B) 1→ P,2 →R,3→ Q
(C) 1 →Q,2 →P,3→ R
(D) 1→ Q,2→ R,3→ P

సాధన: D

**5**. **ప్రవచనము -I: రెండు త్రిభుజాలు సరూపాలు అయితే వాటి అనురూప భుజాలు అనుపాతంలో ఉంటాయి**

**ప్రవచనము -II: రెండు త్రిభుజాలలో అనురూప భుజాలు అనుపాతంలో ఉంటే ఆ త్రిభుజాలు సరూపాలు.**

(A) రెండు ప్రవచనాలు I మరియు II రెండూ సత్యం.

(B) ప్రవచనం I సత్యం కానీ ప్రవచనం II అసత్యం.

(C) ప్రవచనం I అసత్యం కానీ ప్రవచనం II సత్యం.

(D) రెండు ప్రవచనాలు I మరియుII రెండూ అసత్యం.

సాధన: A

**6**. **ఒక దీప స్తంభం పై నుండి ఓడను $45^{\circ}$ నిమ్న కోణంతో గమనించడం జరిగినది. దీపస్తంభము ఎత్తు 50 మీటర్లు అయితే దీపపు స్తంభం పాదం నుండి ఓడకు గల దూరము ------------**

సాధన: 50m

**7**. **వృత్తానికి బాహ్య బిందువు నుండి ఎన్ని స్పర్శ రేఖలు గీయగలము?**

సాధన: రెండు (2)

**8**. **క్రమ శంకువు భూమి పైన అర్ధగోళం ఉండేటట్లు ఘణాకార వస్తువు పటం గీయుము. (శంకువు లో గోళం వ్యాసార్ధాలు సమానం)**

సాధన:




**9**. **P(E)=0.3, అయిన $P(\bar{E})$ యొక్క విలువ**

సాధన: $P(\overline{E}) = 1 - P(E) = 1 - 0.3 = 0.7$

**10**. **$x^2$-4x+ 4 బహుపది యొక్క ఒక శూన్య విలువ**

(A) 1 (B) 2 (C) 3 (D) 4 [ ]

సాధన: B

**11**. **tan $x^0$=1, అయిన $x^0$ ల విలువ**

(A) $30^0$ (B) $45^0$ (C) 60° (D) 90° [ ]

సాధన: B

**12**. **$ax^2$+ bx +c= 0 (a≠ 0) వర్గ సమీకరణ మూలాలు α మరియు β అయితే α+β విలువ ఎంత?**

(A) –b/a (B) b/a (C) c/a (D) - c/a [ ]

సాధన: A

## విభాగము -II

**సూచనలు 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి**

**2) ప్రతి సరైన సమాధానమునకు రెండు మార్కులు**

**13**. **15 సెం. మీ , 10 సెం. మీ మరియు 3.5 సెం. మీ కొలతలు గల దీర్ఘఘనం ఉపరితల వైశాల్యం కనుగొనండి**

సాధన: $l = 15$ సెం. మీ , $b = 10$ సెం. మీ , $h = 3.5$ సెం. మీ

దీర్ఘఘనం ఉపరితల వైశాల్యం $= 2(lh + bh + lb)$

$$= 2(15 \times 3.5 + 10 \times 3.5 + 15 \times 10)\text{cm}^2$$
$$= 2(52.5 + 35 + 150)\text{cm}^2$$
$$= 2(237.5)\text{cm}^2$$
$$= 475\ \text{cm}^2$$

**14**. **ఒక వర్గ బహుపది శూన్యాల మొత్తము మరియు లబ్దములు వరుసగా -1/4 మరియు 1/4 అయిన ఆ వర్గ బహుపదిని కనుక్కోండి?**

సాధన: $\alpha + \beta = -\frac{1}{4}$

$\alpha\beta = \frac{1}{4}$

వర్గబహుపది $p(x) = k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta]$

$$= k\left[x^2 - \left(-\tfrac{1}{4}\right)x + \tfrac{1}{4}\right]$$
$$= k\left[x^2 + \tfrac{1}{4}x + \tfrac{1}{4}\right]$$

$p(x) = 4 \times \left[x^2 + \frac{1}{4}x + \frac{1}{4}\right]$ ($k = 4$ అయితే )

$= 4x^2 + x + 1$

**15**. **$(x+1)^2=2(x-3)$ వర్గ సమీకరణం అవుతుందో లేదో పరిశీలించండి?**

**సాధన:** $(x + 1)^2 = 2(x - 3)$

$\Rightarrow x^2 + 2x + 1 = 2x - 6$
$\Rightarrow x^2 + 2x + 1 - 2x + 6 = 0$
$\Rightarrow x^2 + 7 = 0$

ఇది $ax^2 + bx + c = 0$ $(a = 1, b = 0, c = 7)$రూపం లో కలదు

ఇచ్చిన సమీకరణం వర్గ సమీకరణం అవుతుంది.

**16**. **కోణం. కోణం. కోణం ( A. A. A ) త్రిభుజాల సరూపకత నియమాన్ని రాయండి.**

సాధన: ఒక త్రిభుజం యొక్క మూడు కోణాలు వేరొక త్రిభుజం యొక్క మూడు కోణాలకు సమానమైన ఆ రెండు త్రిభుజాలు ఒకదానికొకటి సరూపాలు

**17**. **(tan45°, cot90°) (sin0º, tan45°) మరియు (sin0º, cos90°) శీర్షాలుగా గల త్రిభుజం యొక్క గురుత్వకేంద్రం నిరూపకాలు కనుగొనండి.**

సాధన: .(tan45°, cot90°) = (1,0), (sin0º, cot45°) = (0,1) మరియు **(sin0º, cos90°) = (0,1)**

గురుత్వ కేంద్రము $= \left(\frac{1+0+0}{3}, \frac{0+1+1}{3}\right) = \left(\frac{1}{3}, \frac{2}{3}\right)$

**18**. **Sec A, tan A యొక్క నిష్పత్తిని Sin A పదాలలో వ్యక్తపరచండి**

సాధన: $\sin^2 A + \cos^2 A = 1$

$\cos^2 A = 1 - \sin^2 A$

$\cos A = \sqrt{1 - \sin^2 A}$

$\sec A = \frac{1}{\cos A} = \frac{1}{\sqrt{1 - \sin^2 A}}$

$\tan A = \frac{\sin A}{\cos A} = \frac{\sin A}{\sqrt{1 - \sin^2 A}}$




BALABHADRA SURESH

**19. ఒక టవరు యొక్క పై కొన టవర్ కు 30మీ దూరంలో ఉన్న బిందువు నుండి $30^0$ ఊర్ధ్వకోణం చేస్తుంది ఈ సందర్భానికి తగిన చిత్రాన్ని గీయండి**

సాధన:




**20. 5 సెం. మీ వ్యాసార్థం గల వృత్తమునకు వృత్త కేంద్రం నుండి 12 సెం. మీ దూరంలో గల బిందువు నుండి గల వృత్త స్పర్శ రేఖ పొడవును కనుక్కోండి.**

సాధన: వృత్త కేంద్రం నుండి దూరం (d)=12 సెం. మీ

వృత్త వ్యాసార్థం (r) =5 సెం. మీ

స్పర్శ రేఖ పొడవు $= \sqrt{d^2 - r^2} = \sqrt{12^2 - 5^2} = \sqrt{144 - 25} = \sqrt{119}$ సెం. మీ

## విభాగము -III

**సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి**

**2) ప్రతి సరియైన సమాధానమునకు 4 మార్కులు**

**21. ఒక పాచికను ఒక్కసారి దొర్లించినప్పుడు క్రింది వాటి సంభావ్యతలను కనుగొనండి.**

**(i) ఒక ప్రధాన సంఖ్య (ii) 4 కన్నా పెద్ద సంఖ్య (iii) 6 యొక్క కారణాంకం (iv) సరి ప్రధాన సంఖ్య**

సాధన: $P(E) = \dfrac{\text{ఘటన E కు అనుకూల పర్యావసనాల సంఖ్య}}{\text{మొత్తం పర్యావసనాల సంఖ్య}} = \dfrac{n(E)}{n(S)}$

ఒక పాచికను ఒకసారి దొర్లించితే S={1,2,3,4,5,6} n(S)=6

(i) A= ప్రధాన సంఖ్య ను పొందు ఘటన

A కు అనుకూల పర్యావసనాలు {2,3,5}

n(A)=3

$P(A) = \frac{3}{6} = \frac{1}{2}$

(ii) B= 4 కన్నా ఎక్కువ సంఖ్య ను పొందు ఘటన

B కు అనుకూల పర్యావసనాలు {5,6}

n(B)=2

$P(B) = \frac{2}{6} = \frac{1}{3}$

(iii)C= 6 యొక్క కారణాంకాము అయ్యే ఘటన

C కు అనుకూల పర్యావసనాలు {1,2,3,6}

n(C)=4

$P(C) = \frac{4}{6} = \frac{2}{3}$

(iv) D= సరి ప్రధానాంకం అయ్యే ఘటన

D కు అనుకూల పర్యావసనాలు {2}

n(D)=1

BALABHADRA SURESH

$$P(D) = \frac{1}{6} = \frac{1}{6}$$

**22. వర్గీకృత దత్తాంశం యొక్క అంకమధ్యమం లెక్కించడానికి ఉపయోగించే మూడు సూత్రాలను రాయండి. వాటిలోని పదాల గురించి వివరించండి.**

సాధన: (i) వర్గీకృత దత్తాంశము నకు సగటు – ప్రత్యక్ష పద్ధతి :

$$\text{సగటు } (\bar{x}) = \frac{\sum f_i x_i}{\sum f_i}$$

$f_i$ = i వ తరగతి పౌనఃపున్యం

$x_i$ = i వ తరగతి మధ్య విలువ

(ii) వర్గీకృత దత్తాంశము నకు మధ్యమం – కల్పిత మధ్యమం పద్ధతి :

$$\text{సగటు } (\bar{x}) = a + \frac{\sum f_i d_i}{\sum f_i}$$

a = కల్పిత మధ్యమం($x_i'$లలో ఒకటి ).

$f_i$ = i వ తరగతి పౌనఃపున్యం .

$d_i = x_i - a$.

$x_i$ = i వ తరగతి మధ్య విలువ .

(iii) వర్గీకృత దత్తాంశము నకు మధ్యమం – విచలన పద్ధతి;

$$\text{సగటు } (\bar{x}) = a + \left(\frac{\sum f_i u_i}{\sum f_i}\right) \times h$$

a = కల్పిత మధ్యమం($x_i'$లలో ఒకటి ).

$f_i$ = i వ తరగతి పౌనఃపున్యం .

$u_i = \frac{x_i - a}{h}$.

$x_i$ = i వ తరగతి మధ్య విలువ

h = తరగతి పొడవు/అంతరం .

**23. గుల్ల అర్ధగోళంపై గుల్ల స్తూపం అమర్చినట్లు ఒక పాత్ర ఉంది. దాని అర్ధగోళ వ్యాసం 14 సెం. మీ మరియు పాత్ర మొత్తం ఎత్తు 13 సెం. మీ అయితే ఆ పాత్ర అంతర ఉపరితల వైశాల్యం కనుక్కోండి.**




సాధన: అర్ధగోళం:

d = 14 సెం. మీ ; r = 7 సెం. మీ

స్తూపం :

d = 14 సెం. మీ ; r = 7 సెం. మీ ; h = 13 − 7 = 6 సెం. మీ

పాత్ర అంతర ఉపరితల వైశాల్యం

= అర్ధగోళం వక్రతల వైశాల్యం + స్థూపం వక్రతల వైశాల్యం

$$= 2\pi r^2 + 2\pi rh$$
$$= 2\pi r(r + h)$$
$$= 2 \times \frac{22}{\cancel{7}} \times \cancel{7} \times (7 + 6)$$
$$= 44 \times 13 = 572 \text{ cm}^2$$

**24. రెండు వరుస ధన పూర్ణ సంఖ్యల వర్గాల మొత్తము 365 అయిన ఆ సంఖ్యలు కనుక్కోండి**

సాధన: రెండు వరుస ధన పూర్ణ సంఖ్యలు $x, x + 1$ అనుకుందాము

వాటి వర్గాల మొత్తము = 365

BALABHADRA SURESH

$x^2 + (x+1)^2 = 365$
$x^2 + x^2 + 2x + 1 - 365 = 0$
$2x^2 + 2x - 364 = 0$
$x^2 + x - 182 = 0$
$x^2 - 13x + 14x - 182 = 0$
$x(x-13) + 14(x-17) = 0$
$(x-13)(x+14) = 0$
$x = 13 \quad or \quad x = -14$
$\therefore x = 13 \; ( x \neq -14$ కావున )
కావలసిన ధన పూర్ణ సంఖ్యలు 13 మరియు 14.

**25.** $\frac{1+\sec A}{\sec A} = \frac{\sin^2 A}{1-\cos A}$ **అని నిరూపించండి**

**సాధన:** $RHS = \frac{\sin^2 A}{1-\cos A} = \frac{1-\cos^2 A}{1-\cos A}$

$= \frac{(1+\cos A)(1-\cos A)}{1-\cos A}$

$= 1 + \cos A$

$= 1 + \frac{1}{\sec A}$

$= \frac{\sec A + 1}{\sec A}$

$= \frac{1+\sec A}{\sec A} = LHS$

**26.** $a_n = (3+2n)$ **, n వ పదంగా కలిగిన శ్రేఢి యొక్క మొదటి 24 పదాల మొత్తాన్ని కనుక్కోండి**

**సాధన:** $a_n = 3 + 2n$

$a_1 = 3 + 2 \times 1 = 3 + 2 = 5$
$a_2 = 3 + 2 \times 2 = 3 + 4 = 7$
$a_3 = 3 + 2 \times 3 = 3 + 6 = 9$
సంఖ్యలు 5,7,9,…… లు AP లో కలవు

$a = 5, d = 7 - 5 = 2, n = 24$

$S_n = \frac{n}{2}[2a + (n-1)d]$

$S_{24} = \frac{24}{2}[10 + (24-1) \times 2]$

$= 12[10 + 23 \times 2]$
$= 12 \times 56$
$= 672$

**27. ఒక సమాంతర చతుర్భుజంలో వృత్తము అంతర్లిఖించబడిన, అది సమచతుర్భుజము అగునని చూపండి**

**సాధన:** ABCD సమాంతర చతుర్భుజంలో వృత్తము అంతర్లిఖించబడినది.

P,Q,R,S లు స్పర్శ బిందువులు అనుకుందాము




ఒక వృత్త బాహ్య బిందువు నుండి ఆ వృత్తానికి గీసిన స్పర్శరేఖ ల పొడవులు సమానమని మనకు తెలుసు

A బాహ్య బిందువు మరియు AP, AS లు స్పర్శరేఖలు

AP = AS ------- (1)
అదే విధంగా

BP = BQ------- (2)

BALABHADRA SURESH

CR = CQ------ (3)
DR = DS ------ (4)
(1) + (2) +(3) +(4)
AP+BP+CR+DR = AS+BQ+CQ+DS
(AP+BP) + (CR+DR) = (BQ+CQ) + (AS+DS)
AB + CD = BC + DA
AB + AB = BC + BC (సమాంతర చతుర్భుజంలో ఎదురెదురు భుజాల పొడవులు సమానాలు AB=CD మరియు BC=DA)

2 AB = 2 BC ⇒ AB = BC
∴ AB = BC = CD = DA .
కావున ABCD ఒక సమ చతుర్భుజము .

**28.** **ఒక కోర్టులో నెట్ మీదుగా జావలిన్ విసిరినప్పుడు క్రింది ఆకారంలో భూమిని చేరింది.**

**క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి**

(A) జావలిన్ ప్రయాణించిన మార్గం యొక్క ఆకారం పేరు చెప్పండి

(B) ఆ బహుపదికి గల శూన్య విలువలు ఎన్ని?

(C) ఆ బహుపదికి గల శూన్య విలువలు రాయుము.

(D) ఆ బహుపది యొక్క శూన్య విలువల లబ్ధం ఎంత?




సాధన: (A) పరావలయము

(B) రెండు (2)

(C) -2 మరియు 3

(D) -2×3=-6

## విభాగము -IV

సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2) ప్రతి సరైన సమాధానమునకు 8 మార్కులు.

3)ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపికకు అవకాశం కలదు.

**29.**(a) **√5 కరణీయ సంఖ్య అని నిరూపించండి**

సాధన: $\sqrt{5}$ అకరణీయ సంఖ్య అనుకుందాము

$\sqrt{5} = \frac{a}{b}$ ( a, b లు సాపేక్ష ప్రధానాంకాలు )

ఇరువైపులా వర్గం చేయగా

$5 = \frac{a^2}{b^2} \Rightarrow 5b^2 = a^2 \rightarrow (1)$

$\Rightarrow b^2 = \frac{a^2}{5}$

⇒ 5 అనునది $a^2$ ను భాగిస్తుంది.

⇒ 5 , a ను కూడా భాగిస్తుంది.

$a = 5c$ (ఏదో ఒక పూర్ణ సంఖ్య c న కు )

$\Rightarrow a^2 = 25c^2$

$\Rightarrow 5b^2 = 25c^2$ ((1) నుండి)

$\Rightarrow b^2 = 5c^2$

| |
|---|
| $p$ ఒక ప్రధాన సంఖ్య . <br> $p$ అనునది $a^2$ ను భాగిస్తే, $p, a$ ను కూడా భాగిస్తుంది |

BALABHADRA SURESH

$\Rightarrow\ c^2 = \frac{b^2}{5}$

$\Rightarrow$ 5 అనునది $b^2$ ను భాగిస్తుంది

$\Rightarrow$ 5, b ను కూడా భాగిస్తుంది.

5 అనునది a మరియు b ల కు ఉమ్మడి కారణాంకం.

కానీ ఇది a మరియు b లు సాపేక్ష ప్రధానాంకాలు అనుటకు విరుద్ధము

మనము అనుకున్నది అసత్యము

కావున $\sqrt{5}$ ఒక కరణీయ సంఖ్య..

**(b) ABCD చతుర్భుజం లో కర్ణాలు బిందువు O వద్ద ఖండించుకుంటున్నాయి మరియు $\frac{AO}{BO} = \frac{CO}{DO}$ అయితే ABCD is a ఒక సమలంబ చతుర్భుజం అని చూపండి.**




సాధన: దత్తాంశం : ABCD చతుర్భుజం లో , $\frac{AO}{BO} = \frac{CO}{DO}$

నిరూపించవలసినది : ABCD ఒక సమలంబ చతుర్భుజం.

నిర్మాణము : 'O' గుండా AB కి సమాంతరముగా గీచిన రేఖ DA ను X వద్ద ఖండించింది.

నిరూపణ : $\Delta DAB$ లో , XO ∥ AB (నిర్మాణము నుండి)

$\Rightarrow \frac{AX}{XD} = \frac{BO}{OD}$ (ప్రాథమిక అనుపాత సిద్ధాంతం నుండి) $\rightarrow (1)$

కానీ $\frac{AO}{BO} = \frac{CO}{DO}$ (దత్తాంశం )

$\Rightarrow \frac{AO}{CO} = \frac{BO}{DO} \rightarrow (2)$

(1) మరియు (2) ల నుండి

$\frac{AX}{XD} = \frac{AO}{CO}$

$\Delta ADC$ లో, XO అను రేఖ $\frac{AX}{XD} = \frac{AO}{OC}$

$\Rightarrow$ XO ∥ DC ( ప్రాథమిక అనుపాత సిద్ధాంత విపర్యయం నుండి)

$\Rightarrow$ AB ∥ DC

ABCD చతుర్భుజంలో, AB ∥ DC

$\Rightarrow$ ABCD ఒక సమలంబ చతుర్భుజము

**30.(a) A (2,-2) మరియు B (-7, 4) బిందువులను కలిపే రేఖాఖండాన్ని మూడు సమాన భాగాలుగా విభజించే (త్రిథాకరించే) బిందువుల నిరూపకాలను కనుక్కోండి**

**సాధన:** A(2,–2) మరియు B(–7, 4).

$(x_1, y_1)$ $(x_2, y_2)$

P అనునది AB ని అంతరం గా విభజించే నిష్పత్తి 1 : 2.= $m_1 : m_2$




$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$= \left(\frac{1(-7) + 2(2)}{1 + 2}, \frac{1(4) + 2(-2)}{1 + 2}\right)$$

$$= \left(\frac{-7 + 4}{3}, \frac{4 - 4}{3}\right)$$

BALABHADRA SURESH

$$= \left(\frac{-3}{3}, \frac{0}{3}\right)$$
$$= (-1,0)$$

Q అనునది AB ని అంతరం గా విభజించే నిష్పత్తి 2:1=$m_1 : m_2$

$$Q(x,y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$
$$= \left(\frac{2(-7) + 1(2)}{2+1}, \frac{2(4) + 1(-2)}{2+1}\right)$$
$$= \left(\frac{-14+2}{3}, \frac{8-2}{3}\right)$$
$$= \left(\frac{-12}{3}, \frac{6}{3}\right)$$
$$= (-4,2)$$

కావలసిన త్రిధాకరణ బిందువులు P(-1, 0) మరియు Q(-4, 2).

**(b) 21 సెం. మీ వ్యాసార్ధంగా గల వృత్తంలో ఒక చాపము కేంద్రం వద్ద 60º కోణం చేయుచున్నది అయిన**

**(i) చాపము పొడవు**

**(ii) చాపముచే ఏర్పడే త్రిజ్యాంతర వైశాల్యం**

**(iii) సంబంధిత జ్యా చే ఏర్పడే వృత్తఖండ వైశాల్యమును కనుగొనుము**




**సాధన: వ్యాసార్ధం** (r)=21 సెం. మీ, **కోణం** (θ)=$60^0$

(i)చాపము పొడవు $= \frac{\theta}{360} \times 2\pi r$
$$= \frac{60}{360_6} \times 2 \times \times \frac{22}{7} \times 21^3$$
$$= 22 \text{ సెం. మీ}$$

(ii)OAPB చాపము తో ఏర్పడే త్రిజ్యాంతర వైశాల్యం $= \frac{\theta}{360} \times \pi r^2$
$$= \frac{60}{360} \times \frac{22}{7} \times 21 \times 21$$
$$= 11 \times 21$$
$$= 231 cm^2$$

(iii) ΔAOB సమబాహు త్రిభుజం యొక్క భుజము (a) = 21 సెం. మీ

ΔAOB వైశాల్యము $= \frac{\sqrt{3}}{4}a^2 = \frac{\sqrt{3}}{4} \times 21 \times 21$
$$= \frac{441\sqrt{3}}{4} cm^2$$

APB వృత్తఖండ వైశాల్యము = OAPB సెక్టార్ వైశాల్యము − ΔAOB వైశాల్యము
$$= \left(231 - \frac{441\sqrt{3}}{4}\right) cm^2$$

**31.(a) బాగుగా కలుపబడిన పేక ముక్కల కట్ట (52) నుండి ఒక కార్డు తీయబడింది. అయితే అది కింది కార్డు అగుటకు గల సంభావ్యతను లెక్కించండి.**

(i)ఎరుపు రాజు (ii) ముఖకార్డు (iii) ఎరుపు ముఖకార్డు (iv) హృదయం గుర్తు గల జాకి

(v) స్పేడ్ (vi) డైమండ్ గుర్తుగల రాణి (vii) నలుపు రంగు ఏస్ (viii) ముఖ కార్డు కానిది

సాధన: n(S)=52

BALABHADRA SURESH

$$P(E) = \frac{\text{ఘటన E కు అనుకూల పర్యావసనాల సంఖ్య}}{\text{మొత్తం పర్యావసనాల సంఖ్య}} = \frac{n(E)}{n(S)}$$

(1) A= ఎరుపు రాజు వచ్చు ఘటన

n(A)=2

$$P(A) = \frac{2}{52} = \frac{1}{26}$$

(2) B= ముఖకార్డు వచ్చు ఘటన

n(B)=12

$$P(B) = \frac{12}{52} = \frac{3}{13}$$

(3) C= ఎరుపు ముఖకార్డు వచ్చు ఘటన

n(C)=6

$$P(C) = \frac{6}{52} = \frac{3}{26}$$

(4) D= హృదయం గుర్తు గల జాకి వచ్చు ఘటన

n(D)=1

$$P(D) = \frac{1}{52}$$

(5) E= స్పేడ్ వచ్చు ఘటన

n(E)=13

$$P(E) = \frac{13}{52} = \frac{1}{4}$$

(6) F= డైమండ్ గుర్తుగల రాణి వచ్చు ఘటన

n(F)=1

$$P(F) = \frac{1}{52}$$

(7) G= నలుపు రంగు ఏస్ వచ్చు ఘటన

n(G)=2

$$P(G) = \frac{2}{52} = \frac{1}{26}$$

(8)H= ముఖ కార్డు కానిది వచ్చు ఘటన

n(H)=52-12=40

$$P(H) = \frac{40}{52} = \frac{10}{13}$$

**(b) సమాన ఎత్తులు గల రెండు స్తంభాలు ఒక రోడ్డుకు ఇరువైపులా ఉన్నాయి. వాటి మధ్య దూరం రెండు స్తంభాల మధ్య రోడ్డుపై గల ఒక బిందువు నుండి స్తంభాల పై భాగాలు వరుసగా $60^{\circ}$ మరియు $30^{\circ}$, ల ఊర్ధ్వకోణాలు చేస్తున్నాయి. స్తంభాల ఎత్తులను మరియు స్తంభాల నుండి ఆ బిందువుకు గల దూరాలను కనుక్కోండి.**

**సాధన:** స్తంభాల ఎత్తులు =AB=CD= h మీ

రోడ్డు వెడల్పు =AC=80 మీ

E అనునది A మరియు C ల మధ్య గల మనకు కావలసిన బిందువు అనుకుందాము

AE=d మీ and EC=(80-d) మీ

$\Delta$BAE నుండి

BALABHADRA SURESH

$\tan 60^0 = \frac{h}{d}$

$\sqrt{3} = \frac{h}{d} \Rightarrow h = d\sqrt{3} \rightarrow (1)$

$\Delta DCE$ నుండి

$\tan 30^0 = \frac{h}{80 - d}$

$\frac{1}{\sqrt{3}} = \frac{h}{80 - d}$

$h = \frac{80 - d}{\sqrt{3}} \rightarrow (2)$




(1) &(2) ల నుండి

$d\sqrt{3} = \frac{80 - d}{\sqrt{3}}$

$d\sqrt{3} \times \sqrt{3} = 80 - d$

$3d = 80 - d$

$4d = 80$

$d = 20$

$80 - d = 80 - 20 = 60$

(1)నుండి: $h = 20\sqrt{3}$

∴ స్తంబాల ఎత్తులు $= 20\sqrt{3}$ m

స్తంబాలనుండి మనకు కావలసిన బిందువుకు గల దూరం వరుసగా 20 మీ మరియు 60 మీ

**32(a) క్రింది విభాజన పట్టికలో ఒక తరగతి యొక్క 30 మంది విద్యార్థుల బరువులు ఇవ్వబడ్డాయి. విద్యార్థుల బరువుల బాహుళకము కనుగొనండి.**

| బరువు (kg ల లో ) | 40-45 | 45-50 | 50-55 | 55-60 | 60-65 | 65-70 | 70-75 |
|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 2 | 3 | 8 | 6 | 6 | 3 | 2 |

**సాధన**: గరిష్ట పౌనఃపుణ్యము ($f_1$)=8. కావున బాహుళక తరగతి 50-55.

| బరువు (kg ల లో ) | విద్యార్థుల సంఖ్య ($f_i$) |
|---|---|
| 40-45 | 2 |
| 45-50 | 3→ $f_0$ |
| l ←50-55 | 8→ $f_1$ |
| 55-60 | 6→ $f_2$ |
| 60-65 | 6 |
| 65-70 | 3 |
| 70-75 | 2 |

$l = 50, f_1 = 8, f_0 = 3, f_2 = 6, h = 5$

బాహుళకము $= l + \left(\frac{f_1 - f_0}{2f_1 - f_0 - f_2}\right) \times h$

$= 50 + \left(\frac{8 - 3}{2 \times 8 - 3 - 6}\right) \times 5$

$= 50 + \left(\frac{5}{7}\right) \times 5$

$= 50 + \frac{25}{7} = 50 + 3.6 = 53.6$

విద్యార్థుల బరువుల బాహుళకము =53.6 kg

**OR**

**(b) 7 చే భాగింపబడే మూడంకెల సంఖ్యలు ఎన్ని కలవు?**

**సాధన:** 7 చే భాగింపబడే మూడంకెల సంఖ్యలు

105, 112, 119, ……., 994

$a = 105, d = 7$

$a_n = 994$

$a + (n - 1)d = 994$

$105 + (n - 1) \times 7 = 994$

BALABHADRA SURESH

$(n-1)\times 7 = 994 - 105 = 889$

$n - 1 = \frac{889}{7} = 127$

$n = 127 + 1 = 128$

∴ 7 చే భాగింపబడే మూడంకెల సంఖ్య = 128

**33.(a) దిగువ ఇవ్వబడిన సమస్యకు రేఖీయ సమీకరణాల జతలను తయారు చేయండి మరియు గ్రాఫ్ పద్ధతిలో సాధనను కనుక్కోండి**

**5 పెన్సిల్లు మరియు 7 కలముల ధరల మొత్తం విలువ 50 రూ. అలాగే పెన్సిల్లు మరియు కలముల ధరల మొత్తం విలువ 46రూ. ఒక పెన్సిల్ మరియు ఒక కలము విలువలను కనుక్కోండి**

సాధన: ఒక పెన్సిల్ వెల =₹ x మరియు ఒక కలము వెల =₹y అనుకుందాము

5 పెన్సిల్లు + 7 కలములు = ₹ 50 ⇒ $5x + 7y = 50 \rightarrow (1)$

7 పెన్సిల్లు + 5 కలములు = ₹ 46 ⇒ $7x + 5y = 46 \rightarrow (2)$

| $5x + 7y = 50 \Rightarrow y = \frac{50 - 5x}{7}$ | | |
|---|---|---|
| $x$ | $y = \frac{50-5x}{7}$ | $(x, y)$ |
| $-4$ | $y = \frac{50-5(-4)}{7} = \frac{70}{7} = 10$ | $(-4,10)$ |
| 3 | $y = \frac{50-5(3)}{7} = \frac{35}{7} = 5$ | $(3,5)$ |
| 10 | $y = \frac{50-5(10)}{7} = \frac{0}{7} = 0$ | $(10,0)$ |

| $7x + 5y = 46 \Rightarrow 5y = 46 - 7x \Rightarrow y = \frac{46 - 7x}{5}$ | | |
|---|---|---|
| $x$ | $y = \frac{46-7x}{5}$ | $(x, y)$ |
| $-2$ | $y = \frac{46-7(-2)}{5} = \frac{60}{5} = 12$ | $(-2,12)$ |
| 3 | $y = \frac{46-7(3)}{5} = \frac{25}{5} = 5$ | $(3,5)$ |
| 8 | $y = \frac{46-7(8)}{5} = \frac{-10}{5} = -2$ | $(8,-2)$ |




రెండు రేఖలు బిందువు (3, 5) వద్ద ఖండించుకుంటున్నాయి.

కావున x = 3, y = 7 అనునవి రేఖీయ సమీకరణ సాధన అవుతుంది.

i.e., ఒక పెన్సిల్ వెల =₹3 మరియు ఒక కలము వెల =₹5

**(b) క్రింది సమీకరణాలను గ్రాఫ్ ద్వారా సాధించండి:**

**i) 2x+y-6=0 ii) 4x-2y-4=0**

**Sol**: $2x + y - 6 = 0$ ; $a_1 = 2$, $b_1 = 1, c_1 = -6$

$4x - 2y - 4 = 0$ ; $a_2 = 4$, $b_2 = -2$, $c_2 = -4$

$\frac{a_1}{a_2} = \frac{2}{4} = \frac{1}{2}$; $\frac{b_1}{b_2} = \frac{1}{-2} = \frac{-1}{2}$; $\frac{c_1}{c_2} = \frac{-6}{-4} = \frac{3}{2}$

$\frac{a_1}{a_2} \neq \frac{b_1}{b_2}$ ⇒ ఖండన రేఖలు మరియు ఒకే ఒక సాధనను కలిగివుంటాయి.

ఇచ్చినవి సంగత సమీకరణాలు

| $2x + y - 6 = 0 \Rightarrow y = 6 - 2x$ | | |
|---|---|---|
| x | $y = 6 - 2x$ | (x,y) |
| 0 | $y = 6 - 2 \times 0 = 6 - 0 = 6$ | (0,6) |
| 2 | $y = 6 - 2 \times 2 = 6 - 4 = 2$ | (2,2) |
| 4 | $y = 6 - 2 \times 4 = 6 - 8 = -2$ | (4,−2) |
| 5 | $y = 6 - 2 \times 5 = 6 - 10 = -4$ | (5,−4) |

| $4x - 2y - 4 = 0 \Rightarrow y = 2x - 2$ | | |
|---|---|---|
| x | $y = 2x - 2$ | (x,y) |
| 0 | $y = 2 \times 0 - 2 = 0 - 2 = -2$ | (0,−2) |
| 2 | $y = 2 \times 2 - 2 = 4 - 2 = 2$ | (2,2) |
| 4 | $y = 2 \times 4 - 2 = 8 - 2 = 6$ | (4,6) |
| −1 | $y = 2 \times (-1) - 2 = -2 - 2 = -4$ | (−1,−4) |




గ్రాఫ్ లు (2,2) వద్ద ఖండించుకుంటున్నాయి.

సాధన : x=2 మరియు y=2